# భారత స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య భూమిక గ్రంథాలయాలదే...

- అంబేద్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా కె శ్రీనివాసరావు
- కాకినాడ ఆదిత్య కళాశాలలో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమానికి డా బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా కె శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివశంకర్, శ్రీనివాసరావు ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ముఖ్య అతిధి డా కె శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ పైన అవగాహన కల్పిస్తూ ఈ టెక్నాలజీ మొత్తానికి మూలం లైబ్రరీస్ అని తెలియజేశారు. అదేవిధంగా నేటి యువత పుస్తకపఠనం పైన ఆసక్తి చూపించట్లేదని తెలియజేచి చదవడంవలన కలిగే ప్రయోజానాలను తెలియజేచి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవా లన్నారు. విద్యార్థులను రానున్న రోజులలో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశించారు. శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ మొబైల్స్ ను తక్కువగా ఉపయోగించి గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం మరియు డైలీ న్యూస్ పేపర్స్ ను చదివితే ఉన్నత శిఖరాలకు చేరుతాం అన్నారు. కళాశాల లైబ్రేరియన్ పి వై కమల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ఎంతో గొప్ప వ్యక్తులు గ్రంథాలయాలను వాడుకొని ఉన్నత శిఖరాలలో ఉన్నారన్నారు మన కళాశాలలో ఉన్న గ్రంథాలయంను విద్యార్థులందరూ వాడుకోవాలని చూసించారు. అనంతరం గత వారం రోజులుగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన జూనియర్ లెవల్ మరియు సీనియర్ లెవెల్ విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిధి చేతులు మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జనసేన ఓపెన్ ఛాలెంజ్

- రోడ్డు మీరు నిర్మిస్తారా
- మమ్మల్ని నిర్మాణం చేపట్టమంటారా
- గురువారం నాటికి రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలి

**విశాలాంధ్ర-పోలాకి :** ప్రజా అవసరాలకు నిత్యం ఉపయోగపడుతున్న రహదారి మధ్యలో గుంత పడితే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నందుపల్లి దండాసి ఆరోపించారు. ఈమేరకు సోమవారం గుంతలతో కలిగిన ఫోటోతో ప్రకటన విడుదల చేశారు. రహదారులు కొన్ని అడుగుల లోతుకు వెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. గుప్పెడుపేట చిన్న కోవిరిపేటకు మధ్యన ఉన్న రహదారి కోతకు గురైందని తక్షణమే పునర్ని ర్మించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో కోతకు గురైన రోడ్డును ప్రభుత్వం పట్టించుకోకపోవడంపట్ల నేడు జనసేన పార్టీ స్పందించిందన్నారు. గురువారం 23వ తేదీకి రహదారి పునర్నిర్మాణం చేపట్టకపోతే ప్రజల సహకారంతో రోడ్డు నిర్మాణం చేపడుతామని చెప్పారు. ప్రజా సహకారంతో చేపట్టబోయే ఈ రోడ్డు పునర్నిర్మాణంతో ప్రభుత్వంకు బుద్ధి రావాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం విస్మరిస్తుందని ఎద్దువా చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజావసరాల కార్యక్రమాలపై ప్రజలు స్పందిస్తున్నారన్నారు. ఆమేరకు మండల కమిటీ విస్తృతంగా కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి పోటీలో ప్రభుత్వం ఏర్పాటు చేసు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజాధనం వినియోగంపై దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలి : నారాయణ మూర్తి

**విశాలాంధ్ర-పాతపట్నం:** మేజర్ పంచాయతీ అభివృద్ధికి మంజూరు చేసిన నిధులు వినియోగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సరియైన విధంగా సమాధానం చెప్పనందున ఈ వ్యవహా రంపై సమగ్ర. దర్యాప్తు జరిపించి తగు చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని కాపాడి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ఐఏఎస్ ని సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారంతో లిఖితపూర్వక ఫిర్యాదు ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి నారాయణమూర్తి కోరారు. పాతపట్నం నియోజక వర్గ కేంద్రంలో ఉన్న పాతపట్నం మేజర్ పంచాయతీ అభివృద్ధికి సాధారణ జమల ద్వారా ను మరియు ఆర్థిక సంఘాల ద్వారా లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధుల వినియోగంపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సరైన విధంగా సమాధానాలు చెప్పనందున ఈ నిధుల వినియోగంలో ఆ అధికారులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడి నట్లుగా భావించి సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారంతో ఈ వ్యవహారముపై సమగ్ర దర్యాప్తు జరిపించి ఆ అధికారులు పై తగు చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని కాపాడి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఐఏఎస్‌ని కోరానని అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ కార్యక్రమంలో ఉన్న జిల్లా పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి నారాయణమూర్తి తెలియజేశారు.

# నెహ్రూ పార్కు ఫెన్సింగ్ నిర్మాణ పనులు అభ్యంతరకరం

**విశాలాంధ్ర-పలాస :** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కె.టి.రోడ్డు సమీపంలో గల ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూపార్కు)లో చేపట్టిన పెన్సింగ్ నిర్మాణ పనులు అభ్యంతరకరంగా ఉన్నాయని, చెరువుకు సంబంధించి కొంత భూమిని విడిచిపెట్టి నిర్మాణ పనులు చేపడు తున్నారని, దీనిపై దృష్టిసారించాలని వాకర్సు సంఘం అధ్యక్షులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. ఈమేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా దుతూ దక్షిణ, తూర్పు దిక్కుల పార్కు హద్దు స్థలం పక్కనున్న వారి పొలాల్లో పార్కు స్థలం కలిసిపోయే విధంగా కంచె నిర్మిస్తున్నారని, ఇది తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. 800 అడుగల పొడవున, 30 నుంచి 40 అడుగుల వెడల్పున పార్కు స్థలం విడిచి పెట్టి పక్కవారికి లాభం చేకూరే విధంగా ఏర్పాటు చేస్తున్నారని, తక్షణమే కంచె నిర్మాణం నిలిపి వేసి ఇప్పటికీ చెక్కు చెరదకుండా ఉన్న పాత హద్దు ప్రకారం కంచె ఏర్పాటు చేయాలని కోరారు. 2003లో రెవిన్యూ, మున్సిపల్ శాఖాధికారులు రెవిన్యూ రికార్డుల ప్రకారం అప్పటికే పార్కు చుట్టూ 2 అడుగుల స్థలం విడిచి పెట్టి శాశ్విత నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం శాశ్విత హద్దుల ప్రకారం కంచె ఏర్పాట్లు చేయాలని, పార్కులో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే ముందు వాకర్సుతో భాగస్వామ్యం చేయాలని కోరారు. గతంలో పార్కు అభివృద్ధి పేరున దారి మళ్లీన 77 లక్షల ప్రజాధనం మరియు కరోనా సమయంలో బ్లీచింగ్ పౌడర్ పేరుతో అప్పటి నాయకులు కొల్లగొట్టిన ప్రజాధనంను వారి నుంచి రికవరీ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాముపాత్రో, సాసుమాను శ్యామసుందరరావులు పాల్గొన్నారు.

# డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన కలిగి ఉండాలి

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** విద్యార్థులు గ్రంథాలయాలు వినియోగించుకోవాలని, గ్రంథాలయాలు విద్యార్థుల ఉన్నత శిఖరాలకు సోపానాలు అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ ఎస్. సువర్ణ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులోని కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో సోమవారం గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సువర్ణ మాట్లాడుతూ పుస్తకంతో స్నేహం చెయ్యటం వలన వ్యక్తిత్వ వికాసం తో పాటు, మంచి విజ్ఞానం లభిస్తుందన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడిగి మంచి పుస్తకం కొనాలి అని ఎందరో మహానుభావులు చెప్పారని, ప్రతీ విద్యార్థి పుస్తకం పఠనం చెయ్యాలని ఆమె కోరారు. గ్రంథాలయాలు ప్రాముఖ్యత తెలి పేందుకు ఇలాంటి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి.చక్రవర్తి, ప్రిన్సిపల్ ఎన్వి వేణుగోపాల్, లైబ్రేరియన్ పి.కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పీవో నాగ భూషణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పలాస :** విద్యార్థులు పాఠకులకు డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన కలిగి ఉండాలని పలాస మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాస రావు, సత్యంలు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు రోజు సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన విజ్ఞాన పెరుగుతుందని, డిజిటల్ గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలు తనుశ్రీ, చిత్రలేఖనంలో టి.యుగంధర్ లకు, అలాగే క్విజ్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు

బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.రాంబాబు పాల్గొన్నారు.

**మందస:** మందస గ్రంథాలయం వద్ద సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. వివిధ రకాల పోటీల్లో విజేతలైన బాలబాలికలకు ప్రత్యేక బహుమతులు నిర్వహకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, షిరిడిసాయి సేవా సంఘం అధ్యక్షులు గిన్ని తిరుపతిరెడ్డి, గ్రంథాలయ అధికారిని విజయలక్ష్మీ, మోహన, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అందాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి

ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్

**విశాలాంధ్ర-కవిటి :** ఉద్యోగులకు అందాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కవిటి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ క్యాంపైనింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సంస్థ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి, ప్రఖ్యాత విశ్లేషకులు పాండురంగ వరప్రసాద్ సోమవారం కవిటి మండలంలోని వివిధ హైస్కూళ్లను సందర్శించారు. ఉపాధ్యాయు లకు సంబంధించిన వివిధ సమస్యలను సేకరించారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను ఎదుర్కొనడానికి ఉద్యమం ఒకటే శరణ్యమని పిలుపునిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీపిఎస్ విధానానికి తాము పూర్తి వ్యతిరేకమని తెలియజేశారు. సిపిఎస్ విధానంలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల వాటాను వెంటనే వారి ప్రాన్ ఖాతాలోకి జమ చేయాలని, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విధానాల వల్ల ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఎస్ చాణక్య, రాష్ట్ర కౌన్సిలర్ జి రాజేష్ కుమార్, కవిటి మండల శాఖ నాయకులు రుంకు కృష్ణారావు,టి సతీష్ కుమార్, మార్పు వంశీ, డి గోవిందరావు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బాలల సంరక్షణ సంఘం ఏర్పాటు చేయాలి : సీడీపీఓ

**విశాలాంధ్ర-ఆమదాలవలస :** గ్రామస్థాయిలో బాలల సంక్షేమ సంరక్షణ సంఘాలు ఏర్పాటు చేసి బాల్య వివాహాలపై మెగా పెంపొందించాలని ఐసిడిఎస్ పిఓ ఎస్ గీత అన్నారు. సోమవారం ఐసిడిసి కార్యాలయం వద్ద మహిళా కార్యదర్శి అంగన్వాడి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో మహిళ, అంగన్వాడి కార్యదర్శులకు బాల్యవివాహాల నిర్మూలన పోక్సో చట్టంపై వివరించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని విస్తృతంగా వివ రించి అమలు చేయాలన్నారు. బాల్య వివా హాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బాలల సంర క్షణ విభాగం లీగల్ కం ప్రొటెక్షన్ ఆఫీసర్ టి లక్ష్మణరావు, సోషల్ వర్కర్ ఇచ్ఛాపురం జనార్ధన, అవుట్ రీచ్ వర్కర్ సింగూరు శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పప్పల లక్ష్మీబాయి, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నీరజ లు మాట్లాడుతూ బాలల హక్కులను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు తదిత రులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ

**విశాలాంధ్ర-పలాస :** యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం పలాస సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలాస కాశీబుగ్గ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే తాళభద్ర భజన మండలి ఆధ్వర్యంలో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు యూత్ ఇన్‌చార్జీ రవికుమార్ తెలిపారు. శిబిరంలో 30 మంది పాల్గొన్న రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాధన శిబిరం ఇన్‌చార్జీ జామి చిరంజీవి, శ్రీనివాసరావు, తాళభద్ర కన్వీనరు శ్రీనివాస్, కూర్మారావు, వెంకటరమణ, ఈశ్వరరావు, డాక్టర్ పాడి, పలాస యూత్ నాయకులు క్రిష్ణ వంశీ, రాజేష్, క్రిష్ణలతో పాటు తాళభద్ర డిఫెన్సు అకాడమి విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ :** ఇటీవల మృతి చెందిన మండలంలోని రాగోలు పంచాయతీ పరిధి కూటికుప్పల వానిపేటకు చెందిన జర్నలిస్టు కూటికుప్పల కుభాకర్ కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ, వైసీపీ మండల అధ్యకులు చిట్టి జనార్ధనరావు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, రూ.పది వేల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మారుతీవాకర్స్ ఆధ్వర్యంలో స్వెటర్లు పంపిణీ

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ :** మారుతీవాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని మదర్ థెరిసా హెూంలో వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు 60 మందికి ఆదివారం స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మదర్ థెరిసాహెూంలో ఆహారపదార్థాలు, మందులు పంపిణీ చేస్తున్నామని, శీతాకాలం కావడంతో వృద్ధులకు అవసరమైన స్వెటర్లు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొలుత దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా పూర్వ గవర్నర్లు జి.ఇందిరా ప్రసాద్, పి.జి. గుప్తా, గుడ్ల సత్యనారాయణ, స్టార్ వాకర్స్ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, ప్రొఫెసర్ కామరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూనబద్రలో పలువురు టీడీపీలో చేరిక

ఆహ్వానించిన ఎంజీఆర్

**విశాలాంధ్ర-కొత్తూరు :** మండలం గూనబద్ర గ్రామంలో పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు. సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మొత్తం 90 కుటుంబాలు వారు టీడీపీలో చేరినట్లు టీడీపీ మండలస్థాయి నాయకులు వై.దాస్‌నాయుడు మీడియాకు తెలిపారు.

# జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధి : జడ్పిటిసి

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి :** జగనన్న ప్రభుత్వంతోనే ఈ రాష్ట్రం దశ దిశల అభివృద్ధి చెందుతుందని సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాల వసంత రెడ్డి అన్నారు. సోమవారం బోరుభద్ర పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాలు ఇంటింటికి అందేలా కృషి చేసారని, అలాగే సచివాలయాల వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, స్థానిక వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# న్యాయం గెలుస్తుంది

**విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :** తెలుగుదేశం పార్టీ అధినేతను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా నిర్బంధించా రని తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పట్టణ ప్రధాన కూడలిలో సంబరాలు జరుపుకున్నారు. తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొంటామని, తప్పక న్యాయమే గెలుస్తుందని అన్నారు. పాలక పక్ష అణచివేత ధోరణి, దౌర్జన్య విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, దూరదృష్టితో తగిన నిర్ణయం తీసుకుని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. పార్టీ పట్టణ మండల విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్, తెలుగుదేశం పార్టీ బి.సి (రెడ్డిక) సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, ఎమ్డీ జిలాని, దక్కత కామేష్, బోరుబద్ర లోహిదాసు, ఖేత్రబసి బెహరా, వరుణ్, కరగాన క్రిష్ణ, సాలిన జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగ కళల పరిరక్షణ... మన బాధ్యత

విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం

**విశాలాంధ్ర-కొత్తూరు :** మన దేశ ఓన్నత్యాన్ని, ఇతిహాసాలను చాటిచెప్పే నాటకరంగ కళలను కాపాడవలసిన భాధ్యత అందరిమీదా ఉందని విద్యావేత్త పాతపట్నం నియోజికవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరవు అన్నారు. శ్రీసుర్యకల రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 5వ వార్షికోత్సవ సందర్భంగా ఇక్కడ బయ్యల చిట్టిబాబు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నాటక పోటీల ప్రారంభ సందర్భంగా ప్రత్యకా అహనితులుగా హాజరైన సిరిపురం మాట్లాడారు మహాభారతం, రామాయణం, భాగవతం తదితర ఇతిహాసాలు మన భారతీయ సంస్కృతికి ప్రతి రూపాలు అనాదిగా వీటిని కాపదు కొస్తుంది నాటక రంగం అని సిరిపురం అన్నారు మానవుని సన్మార్గంలో నడిపేది, ధర్మాన్ని కాపాడేది ఇతిహాసాలే అని అన్నారు సినిమా, డిజిటల్ యుగంలో కూడా నాటకంకు ఉన్నవిలువ ఉందన్నారు. అయినా ప్రభుత్వం, కళాభిమానుల సహకారం, ప్రోత్సాహం నాటక రంగ కళాకారులకు అవసరమని విద్యావేత్త సిరిపురం తేజేశ్వరారావు అన్నారు. కాగా ఈ సందర్భంగా సిరిపురంను కళాకారుల సమాఖ్య శాలువా కప్పి, మేమొంటో ఇచ్చి సన్మానించింది.

# ఇంటింటికి తాగునీటి కల్పనే ముఖ్యమంత్రి ధ్యేయం : స్పీకర్

**విశాలాంధ్ర-పొందూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటి కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలోని ఐదు కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి సోమవారం శంకుస్థాపనలు చేశారు. జలజీవన్ మిషన్ పైలాన్‌నీ అర్‌టిసి బస్ స్టాండ్ వద్ద స్పీకర్ తమ్మినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. స్వచ్ఛమైన తాగునీరు సేవించుట ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చున్నారు. కొన్ని ప్రాంతాల్లో కలుషితం అయిన నీరు త్రాగటం ద్వారా వ్యాధులు భారిన పడుతున్నారన్నారని, మరి కొన్ని చోట్ల ఉండే నేలలో లభ్యం అయ్యే నీటిలో లవణ శాతం ఘననీయంగా ఉంటుందన్నారు. ఫ్లోరైడ్ లావణాలు కలిసి ఉన్న నీటిని త్రాగేవారు ఫ్లోరోసిస్ వ్యాధులు భారిన పడుతున్నారని తెలిపారు. గతంలో కొన్ని చోట్ల ఉండే నేలల్లో మాత్రమే ఫ్లోరైడ్ లవణాలు ఉన్న నీరు లభ్యం కాగా, ప్రస్తుతం పలు చోట్ల లవణాలుతో కలిసి ఉన్న నీరు లభించే పరిస్థితిలు ఏర్పడ్డయాన్నారు. ఇట్లాంటి తరుణంలో రాష్ట్రంలో పలు గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో భూ అంతర్భాగం నుండి గానీ, సమీప ప్రవాహ నదుల్లో నుండి గానీ నీటిని అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గండ్రెడు వద్ద నాగవళి నది నుండి పంపింగ్ ద్వారా నీటిని రాపాక కొండ పైన రెండు లక్షల లీటర్ల ట్యాంకు నిర్మించి ఆ ట్యాంకు నీటిని తరలిస్తామన్నారు ఆ ట్యాంకు ద్వారా పొందూరు శివారు గ్రామాలకు, పొందూరు పట్టణముకు నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీలు వండాన వెంకట్రావు, కాకర్ల రాజారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, వాణిజ్య విభాగం నాయకులు బండారు జై ప్రతాప్ కుమార్, స్థానిక వైస్ సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీతో వలసలు నివారణకు కృషి : సర్పంచ్

**విశాలాంధ్ర-కవిటి :** గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వలసల నివారణకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎస్పి నారాయణస్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం బెజ్జిపుట్టుగ గ్రామంలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ చేపట్టేందుకు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ వేతనదారులకు పనులు గుర్తించి వంద రోజులు పని దినాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపయ్య, పంచాయితీ కార్యదర్శి చిన్నారి, టెక్నికల్ అసిస్టెంట్ బల్లెడ శ్యామ్ సుందర్,వేతనం దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి : డిఎల్‌పిఓ రమణ

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి:** సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడ మేజర్ పంచాయతీలో ఇంటి పన్ను వసూలను వేగవంతం చేయాలని, డిఎల్‌పిఓ ఐవి రమణ అధికారులను ఆదేశించారు. సోమవారం నౌపడ సచివాలయంలో పన్ను వసూలు రికార్డును పరిశీలించారు. ఈ ఏడాదికి రూ 7.50 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.73,373 వసూలు అయిందని, త్వరితగతిన పన్ను వసూలకు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ఎం.రవి, కలెక్టర్ రంజిత్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు అదరహో

- రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, క్యాడెట్స్ తైక్వాండో పోటీల్లో శ్రీకాకుళం క్రీడాకారుల జోరు
- నాలుగు స్వర్ణాలతో కలిపి మొత్తం 13 పతకాలు కైవసం

**విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం :** రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు విజయబావుటా ఎగురవేశారు. పతకాల పంట పండించి సత్తా చాటారు. గుంటూరు జిల్లా తెనాలి వేదికగా ఈనెల 18, 19 తేదీలలో ఏపీ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు మొత్తం 13 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. ఇందులో నాలుగు స్వర్ణపతకాలు, రెండు రజత పతకాలు, మరో ఏడు కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ పోటీలను ముగించుకుని జిల్లా క్రీడాకారుల బృందం సోమవారం జిల్లాకు చేరుకుంది.

– సర్వత్రా అభినందనల వెల్లువ... రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి, ముఖ్య సలహాదారు పి. సుందరరావు, తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ కొమర భాస్కరరావు, పీఈటీ సంఘ నాయకులు ఎంవీ రమణ, జిల్లా ఉషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నరసింహులు, కురిటి తారకరామ, సకుముల శివాజీ, కొమర మోహన్ కృష్ణ, సీనియర్ క్రీడాకారులు అభినందించారు. జాతీయ పోటీలకు ఇదే స్ఫూర్తితో సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా తైక్వాండో బృందానికి కోచ్ మేనేజర్లుగా కురిటి తారకరామా, లక్ష్మణరావు, ముద్దాడ శిరీష వ్యవహరించి మెప్పించారు. కాగా డెహ్రాడూన్ లో జాతీయ పోటీలు జరగనున్నాయని కొమర భాస్కర్ వెల్లడించారు.

– పతకాలు సాధించిన క్రీడాకారులు వీరే : సబ్ జూనియర్స్: వివిధ బరువు కేటగిరిల్లో బాలుర విభాగంలో నరేంద్రనాయుడు కాంస్యం, లీలా మాధవ్ స్వర్ణం, మహర్ష్ కాంస్యం, మహేష్ కాంస్య పతకాలు సాధించగా, బాలికల విభాగంలో త్రివేణి కాంస్యం, యశిత స్వర్ణం, దేవీప్రియ కాంస్యం, పల్లవి కాంస్య పతకాలు సాధించారు. వివిధ బరువు కేటగిరిల్లో బాలుర విభాగంలో మోక్షిత్ రజతం, ఢిల్లేశ్వరరావు స్వర్ణం, ప్రశాంత్ రజతం, హిమచందన్ కాంస్య పతకాలు సాధించగా, బాలికల విభాగంలో తన్మయ్ స్వర్ణ పతకంతో మెరిసింది.

## అస్సాబి ఉత్తరాంధ్ర అధ్యక్షులుగా గణపతిరావు

విశాలాంధ్ర-పోలాకి: విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యా సంస్థలకు అండగా ఉంటున్నందుకు ఉత్తరాంధ్ర ప్రయివేటు విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకున్న ఆస్సా అసోషియేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షులుగా ఇలపండా గణపతి రావు మాస్టారు ఎన్నికైనట్లు అసోసియేషన్ ప్రతినిధి మెట్ట జనార్ధనరావు తెలిపారు. విద్యా వ్యవస్థలో వచ్చే సమస్యలు అందుకు పరిష్కారాలకు ప్రధములని అన్నారు. కరోనా కష్టకాలంలో విద్యా వ్యవస్థలు మనుగడ ప్రశ్నర్ధకంగా ఉన్నప్పుడు, యేతరత్ర సమయాల్లో ఎన్నింటినో ఎదురుకున్న సంఘటనలు గుర్తుచేశారు. ఇటీవల శ్రీకాకుళం రూరల్ సింగుపురం శారదా విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఆస్సా అత్యవసర సమావేశంలో కార్యక్రమం జరిగిందన్నారు. అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఉన్న గణపతి రావు మాస్టారు ఉత్తరాంధ్ర జిల్లాలకు అధ్యక్షుడిగా ఎంపిక చేయడం ఎంతో అభినందనీయమని ఆనందం వ్యక్తం చేశారు. సౌమ్యులు, శాంత స్వభావం కలవారు కాబట్టి పదవికి మరింత పేరు ప్రఖ్యాతులు తేగలరని ఆశిస్తున్నామని మండల విద్యా సంస్థల అధినేతలు అరుణోదయ విద్యా సంస్థ ప్రతినిధి ఆనందరావు మాస్టారు చాణిక్య విద్యాసంస్థ అధినేత మెట్ట వైకుంఠరావు పోలాకి శారద విద్యాసంస్థ అధినేత కూన శ్రీధర్ మబగాం శారద విద్యాసంస్థ ప్రతినిధులు చెప్పారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడంతో కార్యాలయం వద్ద సంబరాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సోమవారం ఏపీ హైకోర్టు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ లభించటంతో స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు బాణాసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇప్పటికే స్కిల్ కేసులో చంద్రబాబుకు ఇచ్చిన రిమాండ్ అర్డర్ సస్పెండ్ చేయాలని, ఎఫ్ఐఆర్ క్యాష్ చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా గతంలోనే వదనలు పూర్తయ్యాయని గత నెలలో తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్‌చేసిందని, రేపోమాపో సుప్రీం ధర్మాసనం ఈ కేసును కొట్టేస్తుందని టిడిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గ మహిళఅధ్యక్షురాలు పూజారి శైలజ, నాయకులు నంబాళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, బెండి అన్నపూర్ణ, హనుమంతు అప్పలరాజు, దేవాది సింహాద్రి, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, ధర్మాన నాగరాజు, తంగుడు సునీల్, బోయిన సత్యశ్రీనివాస్, బోయిన రుత్విక్, సాసుమంతు ఆనందరావు, పట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా, వారం రోజులు పాటు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పీటీసి పాలవసంత రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా, స్థానిక గ్రంథాలయ అధికరి కే. కృష్ణారావు ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు వారం రోజులు పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతులు అందజేసిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థి స్థాయి నుంచి పోటీ తత్వం అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, మండల విద్యాశాఖ అధికారి చిన్నవాడు, విద్యాధికులు, మేధావి రెడ్డి మాస్టారు, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే నౌపడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బి రూపావతి ఆధ్వర్యంలో, వారం రోజులు పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థులకు స్థానిక పంచాయతీ సర్పంచ్ పిలక బృందావతీ రవికుమార్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకొని పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలి

### న్యాయవాధుల సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : విద్యార్థులు మంచి మార్గంలో పయనించి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని న్యాయవాధుల సంఘం అధ్యక్షులు డి. నరసింహమూర్తి అన్నారు. స్థానిక జూనియర్‌కోర్టు సివిల్ జడ్జి అదేశాలమేరకు అంతర్జాతీయ బాలల దినోత్సవంలో భాగంగా ప్రకాశనగర్ కాలనీలోగల బిసి మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విథ్యార్థులకు మండల న్యాయసేవాసంఘం ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు అర్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలకు ప్రభుత్వం ప్రోత్సాహం : ఎంపీపీ దాసు

విశాలాంధ్ర-సోంపేట : ఈ ఏడాది ఖరీఫ్ పంటలు వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బ తినడంతో రైతులకు సత్వరం న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆరుతడి పంటలకు ప్రోత్సాహం కల్పిస్తుందని అందులో భాగంగా తొలిదశలో వేరుశనగ విత్తనాలు సరఫరా చేస్తుందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. వేరుశనగ విత్తనాలను సోంపేట మండలం పాలవలస గ్రామంలో సోమవారం ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులు అవకాశం ఉన్నంత మేరకు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తద్వారా కొంత మేరకైనా ఆదాయ వనరులు పెంపొందించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, వ్యవసాయ సహాయకుడు ప్రవీణ్, సర్పంచ్ మర్ల హైమావతి, శంకరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-సోంపేట : ఖరీఫ్‌లో ధాన్యం పండించిన రైతులకు ధాన్యం కోలుగోలులో ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని సోంపేట తహశీల్దార్ బిఎస్ఎస్ సత్యన్నారాయణ, కంచిలి తహశీల్దార్ హైమావతి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోంపేట, కంచిలి మండలాలకు చెందిన ధాన్యం కొనుగోలు విషయమై సంబంధిత రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సోమవారం అవగాహన సమావేశం జరిగింది. ఇప్పటికే ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుంచి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని సరి చూసుకుని నిర్ధారించిన మిల్లులకు తరలించాలని కోరారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ శ్రీకాకుళం సాంకేతిక సిబ్బంది నవ్య, షమోనా,రేణుక నాణ్యత ప్రమాణాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, కంచిలి ఎఓ బి..ధనుంజయ, సివిల్ సప్లయ్ డిటి కూర్మారావు ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఇఓఆర్డి వెంకట్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, కళ్యాణమండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయమ్మ, ఎమ్.ఎల్.సి.నర్తు రామారావు సహాయంతో టి.టి.డి.చైర్మన్ వై.వి.సుబ్బారావు ను విశాఖపట్నంలో ఎమ్.పి.టి.సి. సభ్యులు సనపల క్రిష్ణా రావు, సత్యనారాయణ పాడి, గ్రామ పెద్దలు కలసి నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు అనుగుణంగా సానుకూలంగా స్పందించి ఆయన విచారణ జరిపి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అయినా ఇప్పటి వరకు ఎటువంటి నిధులు మంజూరు చేయలేదు.ప్రాసెసింగ్లో వున్నందున ఎమ్.పి.టి.సి. సభ్యులు సనపల క్రిష్ణా రావు,సత్యనారాయణ పాడి రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, శ్రీకాకుళం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరిసూర్యప్రకాష్ రావు ను కలిసి వెంటనే మంజూరు కాబడిన 40లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు.

## ఆడపిల్ల లను కాపాడుకుందాం...

విశాలాంధ్ర-హిరమండలం: పుట్టిన ప్రతీ ఆడపిల్లలను కాపాడు కొని, ఆడపిల్లలు కు 18 ఏళ్ళ వరకు చదివి ద్దాం అని అంగన్వాడీ సూపర్ వైజర్ లు కె సుధావాణి, ఈశ్వరమ్మ లు అన్నారు. సోమవారం మండలకేంద్ర మైన హిరమండలం ఎబి రహదారి పై భేటీ బచావో భేటీ పడావో అనే కార్యక్రమం విద్యార్థునిలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఆడపిల్లను బ్రతక నిద్దాం అని భ్రూణ హత్యలు చెయ్యొద్దని, ప్రతీ ఆడపిల్ల ను డిగ్రీ వరకు చదివించాలని పిలుపునిచ్చారు. ప్రతీ రంగంలో సగభాగం మహిళలే నేటి బాలలే రేపటి పౌరులు. మహిళలే ఆడపిల్లలు లేనిదే సృష్టి లేదు అందుకే అడపిల్ల ను కాపాడు కుందామన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హిరమండలం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎమ్‌టి కేశవరావు, జిజె కాలేజ్ ప్రిన్సిపాల్ జిహెచ్ఎన్ పట్నాయక్, ఐసిపిఎస్ మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భండాగారాలని పాఠకులకు విజ్ఞానం పంచుతాయని తహసీల్దార్ బి. అప్పలస్వామి అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు శాఖా గ్రంథాలయంలో ముగింపు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పోటీపరీక్షలకు తయారయ్యే యువతకు గ్రంథాలయాలు ఉపయోగ పడతాయి అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు పి. గురయ్యానాయుడు, సచివాలయ కోఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, గ్రంథాలయ అధికారి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోండి : పేరాడ తిలక్

విశాలాంధ్ర-నందిగాం : పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయి కనుక విద్యార్థులంతా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, సర్పంచ్ జద్యాడ జయరాం, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, ప్రధానోపాధ్యాయులు హరిబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు బెయిల్ టీడీపీ కేడర్‌లో హర్షం

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్ట్ రెగ్యులర్ బెయిల్ ఇవ్వడం పట్ల తెలుగుదేశం కేడర్‌లో హర్షం వ్యక్త మవు తుంది సమాచార మద్యామాలు ద్వారా బాబు కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ అధ్వర్యంలో కడుం గ్రామంలో ఆపార్టీ శ్రేణులు టపాస్‌లు పేల్చి సందడి చేశాయి సోమవారం బాబు బెయిల్‌పై హైకోర్టు తీర్పు వెలువరిస్తుంది. అని తెలియడంతో టివిలకు టీడీపీ శ్రేణులు అతుకుపోయేయి సరిగ్గా మద్యాన్నాం 2.15 నిమిషాలకు హైకోర్టు బాబుకు బెయిల్ ఇస్తు తీర్పు వెలువరించింది దీంతో టీడీపీ శ్రేణులు ఆనందం కనిపించింది.

## జింకిభద్రలో బాలల హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని సోంపేట మండలం జింకిభద్ర ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. బాలల అభివృద్ధి, జీవించే హక్కు, విద్యాహక్కు, భావప్రకటన హక్కు మొదలైన వాటి కోసం ఉపాధ్యాయులు శ్రీనివాసరావు వివరించారు. ఈ హక్కులు అనుభవించే స్వేచ్ఛ ప్రతి విద్యార్థికి ఉందని పేర్కొన్నారు. హక్కులకు భంగం వాటిల్లితే న్యాయస్థానాల ద్వారా కూడా పోరాడి వాటిని సాధించుకోవచ్చని వివరించారు. హెచ్ఎం వేణుగోపాలరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ రాష్ట్రాన్ని దోచేశారు

**టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత మహిళ అధ్యక్షురాలు శైలజ**

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను దోచుకున్నందుకా జగన్ మళ్ళీ రావాలి అని టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. సోమవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను టిడిపి నాయకులతో కలిసి అందజేశారు. అలాగే ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే అన్నివర్గాల వారికి ప్రయోజనం చేకూర్చేలా సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇందులో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు, పిల్లలను స్కూల్స్‌కు పంపే తల్లుల కొరకు పథకాలు ప్రవేశపెట్టా రన్నారు. ఈపథకాలు ద్వారా ఎంత లబ్ధిచేకూరు తుందని ఒక పత్రం మీ (బ్రాండ్) రాసి ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేస్తున్నాము అంటే చంద్రబాబు చిత్తశుద్ధి ఏంటనేది ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడును గెలిపించి చంద్ర బాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట అప్పన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం చీపుర్లపాడు, కోటబొమ్మాళి, తిలారు, సరియాపల్లి తదితర గ్రామాల్లో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

## సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత వైసీపీదే : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు, అనేక అభివృద్ధి పనులు చేస్తూ అర్థికవంతులుగా తీర్చిదిద్దారని స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మండలం కిష్టుపురం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు అధ్వర్యంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగన్, పల్లినిద్ర కార్యక్రమంల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుండే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మరో వనూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పల్లినిద్ర ద్వారా గుర్తించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించటం జరుగుతుందని మండల స్థాయి నాయకుడు రాత్రి ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆయన ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరాజు, సర్పంచ్ బొడ్డు వెంకటరమణ, ఎంపీటీసీ చెంచులతో కలిసి పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, జేఏసీసీ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, కోతి చిన్నారావు, తర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని జగనన్నే ఉద్ధరించగలరు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : ఆంధ్ర రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలందరికి రాజకీయ పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డే ఉద్ధరించగలరని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. సోమవారం మండలంలోని మహాలక్ష్మీపురం సచివాలయం ఆవరణంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలన్న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే శాంతి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ సీఎం జగనన్న ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవెర్చారని ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించాలంటే జగనన్న తోనే సాధ్యమని రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మళ్ళీ జగనన్న నే గెలిపించాలని కోరారు. 2024 ఎన్నికలకు మళ్ళీ టీడీపీ భూటకపు హామీలతో వస్తున్నారని అబద్దాలు నమ్మవద్దని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు ఏ అధికారి, ఏ ప్రజా ప్రతినిధి వద్ద చేయిచాపకుండా నేరుగా అర్హత ఉంటే చాలునేరుగా ప్రజలు వద్ద కే సంక్షేమ పథకాలు సీఎం జగనన్న అందిస్తూ నీతి, నిజాయితీ, ధర్మ పాలన ఇదే జగనన్న పాలన అని ఈ సచివాలయం పరిధిలో 18 కోట్లు రూపాయలు ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ జెండా ను కార్యకర్తలతో కలిసి జెండా ను ఎగురవేశారు. జైరెడ్డి శాంతమ్మ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ మండలకన్వీనర్ అందవరం సురేష్, ఎంపీడీఓ బి.శైలజ, సర్పంచ్‌లు వంజరాపు చిరంజీవి బూడి అప్పన్న, లక్షమ్మ, సచివాలయం కన్వీనర్‌లు మీసాల రామారావు, బూడి ఆదినారాయణ, నక్క ఆనంద్, అల్లు కృష్ణా రావు, వి బాలరాజు, పొట్నూరు సింహాచలం, ఎమ్ ఎల్ ఓ సి హెచ్ రాజా, గృహ సారధులు, గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అరికడదాం : పలాస ఎంపీడీవో రమేష్ నాయుడు

విశాలాంధ్ర-పలాస : బాల్య వివాహాలు నేరమని దీనిని అరికట్టవలసిన భాధ్యత ప్రజలందరి పై ఉందని పలాస ఎంపీడీవో రమేష్‌నాయుడు అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయం లో ఏర్పాటుచేసిన బాల్యవివాహాల అరికట్టే కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కొంతమంది తల్లితండ్రు లకు అవగాహన లేకపోవడంతో తమ పిల్లలకు బాల్యవివాహాలు చేస్తున్నారని దీనివలన వారి భవిష్యత్ నాశనమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చని అన్నారు. అక్షరాస్యత స్త్రీ పురుష సమానత్వం స్త్రీతన కాళ్లపై నిలబడేటట్లు సమాజం తయారుచేసే విధంగా ఉంటే బాల్యవివాహాలు అరికట్టవచ్చని తెలిపారు. రెంటి కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన బరువు తక్కువ పిల్లలు, అబార్షన్ అవడం వలన చాలా నష్టాలు ఉన్నాయని అన్నారు. ఐసీడీఎస్ పీఓ శార్వాణి మాట్లాడుతూ తమ పరిధిలో బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ సరస్వతి, లతా ధనలక్ష్మి, దానమ్మ, అరుణమ్మ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్, ఏటీడబ్ల్యూ శ్రీనివాస్ పలాస మండల సెక్రెటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్స్,డిజిటల్ అసిస్టెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేటర్లు బరితెగింపు

**చెరువును కబ్జా చేసిన వైనం అధికారులు చెప్పినా బేఖాతర్**

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలంలో నౌపడలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగిస్తున్నారు. నిబంధనలు పాటించాలని స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు చెప్పిన బేఖాతర్ చేస్తూ, తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, వెంచర్లను వేస్తున్నారు. నౌపడ లో సర్వేనెంబర్ 415, 480 లో1ఎకరా 20 సెంట్లు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ వేశారు. అంతటితో ఆగకుండా లేఅవుట్ కు ఆనుకుని ఉన్న లచ్చయ్య ఒడ్డు చెరువుపై, రియల్ ఎస్టేట్‌ల కన్ను పడింది. వెంటనే చెరువుగట్టును జెసిబితో తొలగించి, ట్రాక్టర్లతో వందల లోడుల ఇనపరాయిని చెరువులో వేసి కప్పి కబ్జా చేశారు. దీనితో గ్రామస్తులు స్థానిక పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలకు ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాక్టర్లను ఆపే ప్రయత్నం అధికారులు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా, లేఅవుట్ వేయడం ఒక తప్పు అయితే, చెరువు గట్టులను నరికి, చెరువులో ఇనపరాయి వేయడం ఏమిటని అధికారులు ఎల్.సునీల్ ను ప్రశ్నించారు. దీనితో అధికారులు ఉన్నంతసేపు ట్రాక్టర్‌లు ఆపి, వెళ్లిన తరువాత యదేచ్ఛగా ట్రాక్టర్లు తిప్పుతూ చెరువును కబ్జా చేశారు. అధికారులు చెప్పిన పట్టించుకోకుండా బరితెగించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు. దీనిపై తాసిల్దార్ చలమయ్యను అడుగుగా, నిబంధనలకు విరుద్ధంగా వేసిన లేఅవుట్ ను, చెరువు కబ్జాను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బారువ హాస్టల్‌లో మంచినీటికి కటకట

**నీరు లేక విద్యార్థుల అవస్థలు, పట్టించుకోని అధికారులు**

విశాలాంధ్ర-సోంపేట : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, మంచినీరు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సోంపేట మండలం బారువ మేజర్ పంచాయతీలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో అనేక రోజులుగా మంచినీరు సరిగా అందక విద్యార్థులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వసతి గృహ అధికారి కొత్తగా బోర్‌వెల్ నిర్మాణం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటికీ స్పందించకపోవడంతో బారువ హాస్టల్‌లో నీటి కష్టాలు నిత్యం కొనసాగుతున్నాయి. సుమారు వంద మంది విద్యార్థులు చదువుకుంటున్న వసతి గృహంలో కొన్ని నెలల క్రితం బోర్‌వెల్ పాడైపోయిందని అధికారులకు తెలిసి సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో కొంత మేరకు సఫలీకృతమైనప్పటికీ బోర్‌వెల్ నుంచి వచ్చే నీరు అవసరమైన మేరకు రాకపోవడంతో వారు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. హాస్టల్‌కు సమీపంలో హ్యాండ్ బోర్‌వెల్ కూడా లేకపోవడంతో మంచినీటికి ఇక్కట్లు చాలా తీవ్రంగా ఉన్నాయంటూ విద్యార్థులు ఆందోళన చెందుతుండగా వసతి గృహ అధికారి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్టల్‌లో మంచినీటి కోసం తీవ్రమైన సమస్య ఉన్నప్పటికి అటు అధికార యంత్రాంగం గాని, ప్రజాప్రతినిధులు గాని కనీసం కన్నెత్తి చూడకపోవడంతో పలువురు వాపోతున్నారు.

**త్వరలో బోర్‌వెల్ నిర్మాణం చేపడతాం :** బారువ హాస్టల్‌లో తాగునీటి సమస్యను ఎంపీడీఓ వెంకటరమణ వద్ద ప్రస్తావించగా త్వరలో బోర్‌వెల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలు మొక్కుబడి గానే సాగుతున్నాయి. ఈ సమావేశంలో గ్రామ సమస్యలు,అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశం ఉన్న మండల స్థాయి అధికారులంతా హాజరు కాకపోవడంపై సభ తూతూ మంత్రం గానే నిర్వహించి చేతులు దులుపుకోవడం జరుగుతుంది..మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావల్సి ఉంది. సోమవారం ఎల్ఎన్‌పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి పలు శాఖ అధికారులు హాజరుకాకపోవడంపై అధికారులే ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు లేని సర్వసభ్య సమావేశాలు ఎందుకని అన్నారు. సమస్యలు పరిష్కారం వేదికగా మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న మండల స్థాయి సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు.సమావేశానికి సభ్యులు కానివారు బినామీలే హాజరై సభమర్యాదను మంట కలుపుతున్నారని ఇదంత అధికారులకు తెలిసిన తమకేమీ పట్ట నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు సభ్యులు వాపోయారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఈసమావేశ ప్రాధాన్యతను గుర్తించి గౌరవ సభ్యులు విధిగా హాజరై సభ మర్యాదను కాపాడాలని పలువురు కోరుతున్నారు.అలాగే హాజరుకాని మండలస్థాయి అధికారులపై సరైన చర్యలు తీసుకుంటే తదుపరి సమావేశానికైనా హాజరవుతూ సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## స్పందనలో అర్జీలు పరిష్కరించుటలో జాప్యం ఉండరాదు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజల అర్జీలు పరిష్కరించటంలో జాప్యం ఉండరాదని, అర్జీలు పట్ల సత్వరం స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రాధిక 40 మంది పిర్యాదు దారులు నుంచి అర్జీలను స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీలు టిపివిఠలేశ్వర్, జె.తిపేస్వామి పాల్గొన్నారు.

## యూనియన్ పేరుతో అక్రమ వసూళ్లు!

**- ఖండించిన రాష్ట్ర నాయకత్వం**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ :** ఏపీయూడబ్ల్యూజే, జిల్లా ప్రెస్‌క్లబ్ పేరుతో కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నట్లు తమకు ఫిర్యాదు అందిందని యూనియన్ రాష్ట్ర నాయకత్వం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈ నెల 22న విజయవాడలో సమావేశం కోసమని వసూళ్లు చేస్తున్నట్టు తెలిసిందని తెలిపారు. ఆ రోజు ఎటువంటి సమావేశం లేదని స్పష్టం చేసింది.యూనియన్ లెటర్ పాడ్‌లను సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో కొన్ని సంస్థలు, వ్యక్తులను డబ్బు డిమాండ్ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. అటువంటి వారిపై బాధితులు ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించింది. ఈ ప్రకటనను ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు విడుదల చేశారు. ఇలాంటి వేధింపులకు గురవుతున్న వారు, నేరుగా తనను ఫోన్ లోనే సంప్రదించవచ్చని (7660967313) ధర్మారావు తెలిపారు. ఇటీవల ప్రెస్‌క్లబ్‌కు సంబంధించిన పరిణామాల నేపథ్యంలో యూనియన్ తమ యూనియన్‌ను అప్రదిష్ట పాలు చేయాలనే శక్తుల పాత్ర కూడా ఉండవచ్చుననే అనుమానం కూడా ఆయన వ్యక్తం చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, కూన పాపారావు కూడా ఖండిస్తూ, యూనియన్ తరపున కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## న్యాయమే గెలుచింది

**సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ**

**విశాలాంధ్ర-జలుమూరు:** టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఖాతాకు నిధులు మళ్లించినట్లు ఆరోపణలే తప్ప ఆధారాల్లేవన్న హైకోర్ట్ తుదకు న్యాయమే గెలిచిందని బెయిల్ ఇచ్చిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నట్లు సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్యం గెలిచింది.. అసత్యంపై యుద్ధం ఆరంభంమైందని, మా నాయకుడు చంద్రబాబు కడిగిన ముత్యమన్నారు. మా చంద్రబాబు నీతి, నిజాయతీ, వ్యక్తిత్వం తలెత్తుకుని నిలబడింది తప్పు చేయను, చేయనివ్వను.. అని చెప్పే మాటలు నిజమయ్యాయని ఈ సందర్భంగా కత్తిరి గుర్తు చేశారు. నేటికీ 50 రోజులైనా ఒక్క ఆధారమూ కోర్టు ముందు ఉంచలేకపోయారని, కుట్రలు, కుతంత్రాలు, న్యాయం ముందు బద్ధలయ్యాయి కేసులో ఆరోపించినట్లు షెల్ కంపెనీలు లేవని తేలిపోయిందని, ఇదంతా మా చంద్రబాబు రాజకీయ జీవితంపై మచ్చ తెచ్చేందుకు సైకో బ్యాచ్ కుట్ర అని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాన్నారు.

## బి.సి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షునిగా 'గోరు'

**విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :** జాతీయ బి.సి సంక్షేమ సంఘంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాడెంట్ గోరు డిల్లేసుకు స్థానం దక్కింది. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షునిగా అయన్ని సంఘం నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రపతిరావు ప్రకటించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా॥ లాకా వెంగళరావు చేతుల మీదుగా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పులారి దుర్యోధన సమక్షంలో డిల్లేసు అందుకున్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను బి.సిల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎన్నికల నిర్వహణ విధుల్లో అలసత్వం వద్దు : కలెక్టర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం :** ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధుల్లో అధికారులు అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్ హెచ్చరించారు. రానున్న నెలరోజుల పాటు ఓటర్ల జాబితాకు సంబంధించిన పనుల్లో క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈఆర్వోలు, తాసిల్దార్లు, డిప్యూటీ సిల్దారులతో సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 57 వేల మంది ఓటర్లు రెండేసి చోట్ల ఓట్లను కలిగి ఉన్నారని వారికి వెంటనే ఫారం ఏ నోటీసును అందజేసి వారికి ఎక్కడ ఓటు హక్కు కావాలో 15 రోజుల్లోగా నిర్ధారించి క్లైమ్ ను పరిష్కరించాలని స్పష్టం చేశారు. నిర్ధారిత సమయంలోగా ఫారం 6 సహా అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాల్సినవసరం ఉందన్నారు. ఫోటోలు, చిరునామా తప్పుగా ఉన్న క్లైముల విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, డి ఆర్ ఓ ఎం గణపతి రావు తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయాల్లో భవిత మార్పు

**విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :** ప్రతి ఒక్కరికీ వివిధ అంశాల పట్ల అవగాహన ముఖ్యమని సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్.ఎం మాట్లాడుతు పుస్తక పఠనం ఆవశ్యకతను వివరించి ప్రజలను చైతన్య పర్చడానికి గ్రంథాలయాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రంథాలయాలను ఆశ్రయించిన వారికి విజ్ఞానంతో పాటు గ్రంథాలయాల్లోనే వారి భవిత మారుతుందని అన్నారు. స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ గౌరీశంకర్ మాట్లాడుతు పుస్తకాలు మనిషి జీవితంలో చాలా ప్రాధాన్యత కల్గిన పాత్రను పోషిస్తాయని, ఆడపిల్లలు చదువుకోవడం చాలా ముఖ్యమని, తద్వారా తమ భవిష్యత్‌ను మెరుగుపర్చుకోవడం తేలికగా ఉంటుందని అన్నారు.

## రాష్ట్ర స్థాయికి మోడల్ స్కూల్ సైన్స్ ప్రాజెక్ట్..

**విశాలాంధ్ర-పాతపట్నం :** నియోజకవర్గం కేంద్రం లో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ 2023 పోటీలలో సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి కి అర్హత సాధించింది. బోటనీ ఉపాధ్యాయుడు అప్పల రాజు మార్గదర్శకత్వంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఎ.రోహిత్ శ్రీసాయి గ్రూప్ లీడర్‌గా, బి. ప్రీతమ్ సహ విద్యార్థిగా ప్రదర్శించిన "సేంద్రియ వ్యవసాయం - పర్యావరణానికి ఒక వరం"లి అనే ప్రాజెక్ట్, "పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్యం కోసం సామాజిక మరియు సాంస్కృతిక పద్ధతులు" అనే ఉప అంశంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి వేంకటేశ్వర రావు, ఉప విద్యాశాఖాధికారులు పగడాలమ్మ, తిరుమల చైతన్య చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంస పత్రాలు బహూకరించారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి 5 అంశాలు లో 7 ప్రాజెక్ట్ లు అర్హత సాధిస్తే అందులో ఆదర్శ పాఠశాల పాతపట్నం ఒకటిగా ఉన్నందుకు జిల్లా సైన్స్ అధికారి ఎన్. కుమారస్వామి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. వి. రత్న కుమారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద రావు , ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థికి, గైడ్ ఉపాద్యాయుడు కి అభినందనలు తెలియజేశారు.

## ఓట్ల తొలగింపుకు పూనుకున్న ప్రభుత్వం

**ఎన్నికలు వాయిదా వేయాలని కోరిన బీవీరామ్**

**విశాలాంధ్ర-అరసవల్లి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రక్రియకు పూనుకున్నారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. శ్రీకాకుళంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు ను సోమవారం కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫారం 7 ప్రమేయం లేకుండానే గరుడ అనే యాప్ ద్వారా తమకు వ్యతిరేకంగా ఉండేవారిని గుర్తించి వారి ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా రాజ్యాంగానికి లోబడి పని చేయాల్సిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మరో వైపు అధికారులు రాజ్యాంగాన్ని హేళన చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భారత రాజ్యాంగం కాకుండా.. ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎన్నికల అధికారుల అరాచకం ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికలలో 175 కు 175 అసెంబ్లీ స్థానాలలోనూ, 25 కు 25 పార్లమెంట్ స్థానాల్లోనూ వైసీపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన ఏం చేసినా ఫలితం లేని పరిస్థితులు ఏర్పడ్డాయని వ్యాఖ్యానించారు. అటు తెలంగాణలో కూడా కెసిఆర్ ప్రభుత్వం ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ఈ పరిస్థితులపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించి అక్కడ ఎన్నికలను వాయిదా వేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ అక్రమాలకు సంబంధించి తన వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని.. వాటిని కేవలం రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానని బి.వి.రామ్ తెలిపారు.

- స్పీకర్ తమ్మినేని సీతారామ్ ను కలిసిన బి.వి.రామ్...రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పొందూరులో కలుసుకున్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు అక్రమంగా కొనసాగుతోందని.. తనతోపాటు తల్లిదండ్రుల ఓట్లు కూడా గల్లంతు అయ్యాయన్నారు. ఈ పరిస్థితిని బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మీరు అడ్డుకోవాలని స్పీకర్ కు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని స్పందిస్తూ.. మీ ఓట్లు తిరిగి పొందే విషయమై అధికారులను సంప్రదించలేదా అని రామ్ ను ప్రశ్నించారు. తను ఓటు అడిగితే ఫారం 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకోమని అంటున్నారని .. తనకు కొత్తగా ఓటు అక్కర్లేదని ఇస్తే పాత ఓటే కావాలని లేదా డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎన్నికల అధికారులను కోరానన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు నిరాటకంగా సాగుతున్నాయి : చౌదరి సతీష్

**విశాలాంధ్ర-అరసవల్లి:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాల అమలు అన్నది నిరాటకంగా సాగుతున్నాయని, ఇందుకు తార్కాణంగా క్షేత్ర స్థాయిలో ఉన్న వివరాలే నిదర్శనమని, అన్ని వర్గాల మేలు కోరి చేపడుతున్న సంక్షేమ పథకాల నిర్వహణను ఓ యజ్ఞం మాదిరి తలపిస్తూ చేయడం ఎంతో బాగుందని ఇవాళ బడుగు వర్గాలు అభిప్రాయపడుతూ ప్రశంసిస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ నగర పార్టీ బాధ్యులు చౌదరి సతీశ్ అన్నారు. గుజరాతీ పేట సచివాలయం - 2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో అల్పాదాయ వర్గాలను దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమం కోరి వారి ఆర్థిక ఉన్నతిని ఆశించి ఇవాళ పథకాల అమలు నిరాటంకంగా సాగిస్తున్నాం. గతంలో కన్నా ఇప్పుడు జీవన ప్రమాణాలు మెరుగుదల అయ్యాయన్నారు. "సంక్షేమానికి తగు ప్రాధాన్యం ఇస్తూ అవినీతికి తావేలేని పాలనను ఇవ్వడం మా అందరి ధ్యేయం,. ఇందుకు సహకరిస్తున్న సచివాలయం కన్వీనర్లకు, వలంటీర్లకు, వార్డు సచివాలయ సిబ్బందికి, ఇంకా ఇతరులకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. గతంలో ఏ చిన్న పని పూర్తి చేయించాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేది. అందుకు అక్కడి స్థానిక రాజకీయ నాయకత్వాల సాయం తీసుకుని తీరాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర నిరీక్షించినా మధ్యాహ్న భోజన వేళలలో సైతం అక్కడే ఉండి కాపుకాసినా ఫలితం ఉండేది కాదని, "కానీ ఇప్పుడు పాలనలో వచ్చిన సంస్కరణల కారణంగా, పాలనను మరింత స్థానికం చేయాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను రూపొందించామన్నారు. ఇప్పుడు పథకాల ఎంపికలో అర్హతే ప్రామాణికం. ఇంటిపై మా పార్టీ జెండా ఎగురవేసినా వేయకున్నా పార్టీలతో సంబంధం లేకుండా పథకాల నిర్వహణకు అర్హతను ప్రామాణికంగా చేసుకుని పనిచేయడంతో ఇవాళ విపక్ష శ్రేణుల నుంచి కూడా విమర్శలు అన్నవి లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు.

## ప్రతీ పేదవాడికి మేలు చేయడమే సీఎం జగనన్న లక్ష్యం

**- జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్**

**విశాలాంధ్ర-కవిటి:** రాష్ట్రంలోని ప్రతీ పేద ప్రజానీకానికి మేలు చేయడమే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని మాణిక్యపురం గ్రామ సచివాలయంలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ లలితా దేవరాజ్ సాహూ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్పర్సన్ విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 53 నెలలుగా సీఎం జగనన్న పరిపాలన అంతా పారదర్శకంగా కుల మత రాజకీయ పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతీ ఒక్కరి ఆశీస్సులు సీఎం జగనన్న పొందుతున్నారని కొనియాడారు.సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాలు మన దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే అందిస్తున్నారని కొనియాడారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 175 /175 వైస్సార్సీపీ కైవసం చేసుకొంటుందని తెలియజేశారు.మాణిక్యపురం గ్రామంలో వైస్సార్సీపీ జెండా ను ఎగురవేశారు. మాణిక్యపురం సచివాలయం పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల వివరాల బోర్డును ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు,ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, ఎంపీటీసీ సభ్యులు సత్యవతి సంతోష్,పీఎం తిలక్,సచివాలయం సిబ్బంది,వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్‌తో టిడిపిలో సంబరాలు

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి :** కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో, సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారము రాత్రి సంబరాలు చేసుకున్నారు. నరసాపురం ఎంపీటీసీ మోడి రామచంద్రరావు ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు టపాస్ కాయలు పేల్చి, సుంచి బుడ్డీలు, తారాజువ్వలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, నరసాపురం ఎంపీటీసీ మోడి రామచంద్రరావు మాట్లాడుతూ, ఈ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు దిక్కని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హయాంలోని మా గ్రామాల అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పంచాయతీ తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**ఆమదాలవలస:** స్కిల్ డెవలప్మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో ఆముదాలవలస పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టపా సులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు కు హైకోర్టు పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు చేయడంతో ఆముదా లవలస తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. నిజం గెలిచిందని చంద్ర బాబు నాయుడు మచ్చలేని మనిషిగా బయట పద్దారని నాయకులు అన్నారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో వైకాపా నాయకులు

గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయని అన్నారు. వైసీపీ నాయకుల్లో అనిచ్చితి నెలకొందని అన్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. న్యాయం గెలవడానికి కొంత సమయం పట్టినప్పటికీ న్యాయమే గెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తమ్మినేని విద్యాసాగర్ ఆమ దాలవలస జూనియర్ జూనియర్ సివిల్ చర్చ్ కోర్టు బార్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి, తెదేపా జిల్లా డాక్టర్ల కన్వీనర్ డాక్టర్ చాపర సుధాకర్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతృప్తి స్థాయిలో అర్జీలు పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ ఎం నవీన్**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై అధికారులు నిర్దేశిత సమయంలో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ప్రత్యేక ఉప కలెక్టర్ డా. జి.జయదేవి, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావులతో కలిసి కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 220 మంది అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ద్వారా అర్జీదారులు లాభపడాలని, ఈ విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవకులుగానే భావించాలని, కావున ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. అర్జీదారులకు అధికారులు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందనందునే ఆర్జీలు రీఓపెన్ అవుతున్నాయన్నారు. రీఓపెన్ అర్జీలను ఆయా అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు వచ్చాయి. ఈ స్పందన వినతులు స్వీకరణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.వెంకట రామన్, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్. గణపతి, జిల్లా ఉద్యానవన అధికారి ఆర్.వి.వర ప్రసాద రావు, జిల్లా సరఫరాల అధికారి డి.వి.రమణ, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా.ఆర్. జయప్రకాశ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి. చిట్టిరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సువిశాల సముద్రతీరం పట్టుగొమ్మ

**- వైజాగ్ చెన్నై క్యారిడార్ తో జిల్లాకు లబ్ధి**
**- నీతి అయోగ్ ప్రాంతీయ సమావేశంలో కలెక్టర్**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** అపారమైన గ్రానైట్ నిల్వలు, 193 కిలోమీటర్ల సువిశాల సముద్రతీరం, 175 కిలోమీటర్ల జాతీయ రహదారి, ప్రధాన రైల్వే లైను కలిగి ఉండటం శ్రీకాకుళం జిల్లా బలమని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. విశాఖ వేదికగా ఉత్తరాంధ్ర జిల్లాల నీతి ఆయోగ్ ప్రాంతీయ సమావేశంలో వర్చువల్ గా ఆయన జిల్లా కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. జిల్లా అభివృద్ధికి తీసుకోగలిగే చర్యలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు, దేవాలయ పర్యాటకానికి జిల్లాలో అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఒకప్పుడు వలసల జిల్లాగా పేరున్న శ్రీకాకుళం జిల్లాకు మెల్లమెల్లగా ఆ పేరు తొలగిపోతున్నదని చెప్పారు. వైజాగ్ చెన్నై క్యారిడార్ నిర్మాణంతో ఇచ్ఛాపురం వరకు వెళ్లే క్యారిడార్ కారణంగా జిల్లా రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అలాగే కొవ్వాడలో అణు విద్యుత్ కేంద్ర నిర్మాణంతో ప్రపంచ పటంలో జిల్లాలోని కొవ్వాడకు స్థానం లభిస్తుందని చెప్పారు. సువిశాలమైన సముద్రతీరంలో టూరిజం, జెట్టీలు, ఫిష్ లాండింగ్ సెంటర్లు నిర్మించడం ద్వారా మత్స్యకారుల వలసల నివారణ సాధ్యమవుతుందన్నారు. ప్రధానంగా వ్యవసాయం పై ఆధారపడుతున్న జిల్లా ప్రజలకు ఈ అపారమైన వనరులను అందించడం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాలు నెలకొల్ప వచ్చని కలెక్టర్ వివరించారు. నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రెటరీ అనా రాయ్, స్టేట్ టాక్స్ కమిషనర్ గిరిజా శంకర్, నీతి ఆయోగ్ నేషనల్ అడ్వైజర్ పార్థ సారథి రెడ్డి, మెకిన్సీ కంపెనీ ప్రతినిధులు అభిలేష్, వరల్డ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు లేవనెత్తిన పలు అంశాలకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా బదులిచ్చారు. 2030 - 2047 నాటికి గ్రోత్ హబ్ లక్ష్యాలను చేరుకునేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. జిల్లా నుంచి ఈ సదస్సుకు ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్ వి ఎస్ ఎల్ ప్రసన్న, టూరిజం అభివృద్ధి అధికారి ఎన్ నారాయణరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బి హరిదర్ రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జే ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## వరిలో పంటకోత ప్రయోగం చేస్తున్న సిబ్బంది

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల:** మండలం లావేటిపేట గ్రామం లో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రేవతి ఆద్వర్యం లో సిబ్బంది వరి పంట లో పంట కోత ప్రయోగం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో సాగు చేసిన వరి పంటలో అయిదు అడుగులు పొడవు అయిదు అడుగులు వెడల్పు కొలతలు తీసుకుని పంటకోత ప్రయోగం చేశామని తెలిపారు. ఈ విధంగా పంటలో పంట కోత ప్రయోగం చేయడం వలన పంటలో ఎంత దిగుబడి వస్తుందో ముందుగానే లెక్కకట్టవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయం లో పంటను పండించడం వలన పంట దిగుబడి బాగా వస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది అయిన ఎన్.ఎఫ్.ఎ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మనాయుడు, అరుణ, వెంకట పోలిష్, రమేష్, హేమలత, లక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

**విశాలాంధ్ర-రణస్థలం:** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం లోని శ్రీముఖలింగేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మొదటి సోమవారం కావడంతో వేకువ ఝామునుండే ఆలయానికి భక్తులు చేరుకుని శ్రీముఖ లింగేశ్వరుని దర్శించేందుకు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## టీడీపీ నాయకులు సంబరాలు

**విశాలాంధ్ర-రణస్థలం:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెగ్యులర్ బెయిల్ మంజూరు అయన సందర్భంగా సోమవారం రణస్థలం మండలం, మండలం కోష్ట పంచాయతీలో సీనియర్ నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, మాజీ ఎంపీటీసీ పైడి అప్పాడదొర, ఎంపీటీసీ పిషిణి ఆశిరి నాయకులు, నాయకులు, కార్యకర్తలు తో కలసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## తెలుగు తమ్ముళ్లు సంబరాలు

**విశాలాంధ్ర-టెక్కలి:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు సోమవారం సాయంత్రం టెక్కలి పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వంట పాత్రలు అందజేత

**విశాలాంధ్ర-రణస్థలం:** మండలం ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక నూతన మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెరగడంతో మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన వంట పాత్రలను రణస్థలం ఎంపీపీ ప్రతినిధి, వైయస్ఆర్ పార్టీ నాయకులు పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం చేతుల మీదగా ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, మండల ఎంఈఓ త్రినాథరావు, సివిల్ సప్లై డిటి.హేమసుందర్, ఎంఈఓ-2 బోనెల లావణ్య, మండల ఏవో ధనుంజయరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ పచ్చిగుళ్ళ సాయిరాం, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

**విశాలాంధ్ర-టెక్కలి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు గోవిందమ్మ ఆధ్వర్యంలో నిర్వహించన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కొర్ల రేవతి పతి కుమార్తె శిరీష శ్రీనివాసులు డిగ్రీ కాలేజీలో బుక్స్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దువ్వాడ. శ్రీనివాస్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్, మాజీ శాసన సభ్యురాలు కొర్ల. భారతి,కొర్ల రేవతి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శిగిలిపల్లి. శిరీషా, టెక్కలి ఎంపీపీ, ఆట్ల. సరోజినమ్మ, నియోజవర్గం ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ వాణి, వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.